క్లుప్తంగా

నాణ్యమైన విద్యుత్ సరఫరా

కామేపల్లి: విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయరంగానికి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏడీఈ వైవి.ఆనంద్‌కుమార్, ఏఈ శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని ఊట్కూర్ గ్రామంలో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అందుతున్న తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మోటార్లకు లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

ఖమ్మం సహకారనగర్: వికసిత్ భారత్ 2047లో భాగంగా కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన యూత్ పార్లమెంట్ పోస్టర్లను ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా కళాశాలలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు వన్ ఎలక్షన్ వన్ నేషన్ అనే అంశంపై మై భారత్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఒక నిమిషం వీడియో అప్ లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ శాస్త్రిత, బాణోత్ రెడ్డి, సిబ్బంది ఎం.సునంద, డా.సుజిత్‌రెడ్డి, కార్తీక్, ఎం.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

భార్యపై అనుమానంతో ఇద్దరిపై కత్తి దాడి

ఖమ్మంఅర్బన్: ఖమ్మం ధంసలాపురం కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ తన భార్యపై అనుమానంతో ఆమెపైనే కాక ఎదుటి వ్యక్తిపైనా కత్తితో దాడి చేశాడు. కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న ఆటోడ్రైవర్ శనివారం రాత్రి ధంసలాపురం ఫ్లైఓవర్ వద్ద జయశంకర్ జంక్షన్‌లో ఓ వ్యక్తిపై కత్తితో గాయపరిచాడు. ఆపై ఇంటికి వెళ్లి భార్యపైనా దాడి చేశాడు. ఈ ఘటనలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించినట్లు తెలియగా, తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

దూషిస్తూ దాడి..

ఖమ్మంరూరల్: మండలంలోని తీర్థాలకు చెందిన బాణోత్ కిరణ్‌కుమార్‌పై అదే గ్రామానికి చెందిన మాలోత్ శ్రీరామ్ శనివారం దాడి చేశాడు. ఇంటి ముందు నిలుచున్న కిరణ్‌ను శ్రీరాం దూషిస్తుండగా ఇదేమిటని ప్రశ్నించడంతో మద్యం మత్తులో ఉన్న ఆయన రాయితో దాడి చేశాడు. ఘటనలో కిరణ్ తలకు తీవ్ర గాయాలు కాగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈనెల 25న పిండిప్రోలు సంత వేలం

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలులో ప్రతీ శనివారం నిర్వహించే వారాంతపు సంత నిర్వహణకు ఈ నెల 25న పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాట దారులు రూ.50వేల డిపాజిట్‌తో పాటు సాల్వెన్సీ కింద రూ.2 లక్షలు డీడీ లేదా నగదుని పంచాయతీ కార్యదర్శి పేరిట డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.

నివాళి..



నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడుకు చెందిన బలంతుల పెద్ద నాగయ్య వర్ధంతి సభలో శనివారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్, నాయకులు మేక రామనాథం, ధరావతు లక్ష్మణ్, కేలోత్ వెంకన్న, కూరాకుల నరసయ్య, వీరబాబు, రామారావు, ఆడేపు సత్యం, ఇస్లావత్ రమేష్, రామయ్య ఉన్నారు.


లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న మేయర్

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ – రాంబ్రహ్మం స్తంభాద్రి గుట్టపై లక్ష్మీనర్సింహస్వామిని శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు నరసింహాచార్యులు, శ్రీనివాసచార్యులు రామకృష్ణమాచార్యులు వీరిని ఆశీర్వచనం అందించగా, అశోక్‌రెడ్డి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్టు
వినోద	ఛావా
సాయిరాం	రాక్షస
ఆదిత్య	రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్, దిల్రుబా
శ్రీనివాస	ఆఫీసర్ ఆన్ డ్యూటీ, తండేల్

- ఖమ్మం గాంధీచౌక్





బోధనలో కొత్తపుంతలు..

గోడలపై జాతీయ నాయకుల చిత్రాలు



ఆదర్శంగా నిలుస్తున్న సింగారెడ్డిపాలెం పాఠశాల

- గోడలపై విషయపరిజ్ఞానం పెంచే చిత్రాలు
- ఏఐ విద్యతో మరింత గుర్తింపు
- దాతల సాయంతో అభివృద్ధి మెరుగు

సండే స్పెషల్



తరగతి గది గోడలపై చిత్రాలు

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల బోధన విధానంలో కొత్తపుంతలు తొక్కుతూ ఆదర్శంగా నిలుస్తోంది. సింగారెడ్డి పాఠశాలలో 175 మంది విద్యార్థులు చదువుతుండగా ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఒకనాటి ఈ పాఠశాల విద్యార్థి కావటంతో పాటు ఆయన తండ్రి కూడా ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. తాను చదివిన పాఠశాలను ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారు. అందులో ప్రధానంగా దాతలు, ఉపాధ్యాయుల సాయంతో తరగతి గదుల గోడలపై గీయించిన రంగుల చిత్రాలు విద్యార్థులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో విద్యార్థులు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన చిత్రాలను చూసి పాఠ్యాంశాలను సులువుగా తెలుసుకుని చదువులో రాణిస్తున్నారు. చిత్రాలతో చిన్నారుల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్న తీరు ఆదర్శ పాఠశాలగా నిలిచేలా చేస్తోంది.

సులువుగా అర్థమయ్యేలా..

విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమయ్యేలా, విషయ పరిజ్ఞానం పెంపొందించేలా వివిధ శాస్త్రాలకు సంబంధించిన ప్రపంచ పటం, వివిధ దేశాలు, రాష్ట్రాల పటాలు, వీటితో తరగతి గది గోడలు రంగుల చిత్రాలతో అందంగా ఆకర్షణీయంగా మారాయి. ఉపాధ్యాయులు పుస్తకాలతో పాటు అదనంగా గోడలపై పరిజ్ఞానం పెంచే చిత్రాలతో పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. అంతే కాకుండా జాతీయ నాయకులు చిత్రాలు, దేశ భక్తి గేయాలు, నీతి వాఖ్యాలు, తెలుగు నెలలు, గుణింతాలు, సంయుక్త పదాలు, భాషా భాగాలు, అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించినవి మొదలైనవి రాయించారు. వీటితో పాఠాలు సులువుగా అర్థమవుతున్నాయని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అందరి సహకారంతోనే..



అందరి సాకారంతోనే పాఠశాలను అభివృద్ధి చేస్తున్నాం. గోడలపై ఆకట్టుకునేలా పెయింటింగ్ వేయించాం. జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, దాతల సాకారంతో ముందుకు సాగుతున్నాం. గోడలపై రాతలు గుణాత్మకత, సృజనాత్మకత పెంపొందించేందుకు ఉపయోగపడుతుంది.

– హరి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం

ఉపాధ్యాయుల కృషి బాగుంది..



సింగారెడ్డిపాలెం పాఠశాల ఉపాధ్యాయులు కృషి చాలా బాగుంది. దానికి తోడు దాతలు కూడా సహకరించడం అభినందనీయం. వారందరి ద్వారా పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న హెచ్ఎం శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

– బి.చలపతిరావు, ఎంఈఓ

ఏఐ విధానంలో..



కంప్యూటర్ విద్యను పరిశీలిస్తున్న డీఈఓ సోమశేఖర్‌శర్మ (ఫైల్)

స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) విద్యను తాజాగా డీఈఓ సోమశేఖర్‌శర్మ ఇటీవల ప్రారంభించారు. విద్యార్థుల్లో కంప్యూటర్ విద్య సామర్థ్యం పెంపునకు దోహదపడుతుంది. జిల్లాలోనే ఆరు పాఠశాలను ఎంపిక చేయగా వాటిలో సింగారెడ్డిపాలెం పాఠశాల ఒకటి. ప్రతీ రోజు విద్యార్థులకు కంప్యూటర్ విద్య అమలు చేస్తున్నారు. దీంతో పాఠశాలకు మరింత గుర్తింపు లభిస్తుంది.

బహుజన ఉద్యమాలకు దిక్సూచి కాన్షీరాం



నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: దేశంలో జరుగుతున్న జరగబోయే బహుజన ఉద్యమాలకు కాన్షీరాం దిక్సూచి అని గైనకాలజిస్ట్ గ్రీష్మ, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి కొనియాడారు. ఈ మేరకు శనివారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో బహుజన సమాజ్ (బీఎస్పీ) పార్టీ వ్యవస్థాపకులు, బహుజన రాజ్యాధికార సాధన ఉద్యమకారుడు కాన్షీరాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రూ నాయక్, సమితి ఉపాధ్యక్షురాలు బి.జ్యోతి, కార్యదర్శి స్పందన, అధికార ప్రతినిధి త్రివేణి, సహాయ కార్యదర్శి పి.లక్ష్మి, గౌరవ సలహాదారులు లక్ష్మి, మీడియా ఇన్‌చార్జి బి.జ్యోతి, ఝాన్సీ, ప్రమీల తదితరులు ఉన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

కాన్షీరాం జయంతి సందర్భంగా బీఎస్పీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కేక్ కట్‌చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా సలహాదారులు కర్రీ కృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శులు ఉపేందర్, దారేల్లి రమేష్, నాయకులు గంధం వంశీ, ఆదూరి కోటయ్య, నాగేశ్వరరావు, రమేష్ ప్రవీణ్, కృపాకర్, బంక వీరభద్రం, వీరు సాహు, రాజశేఖర్, సత్యనారాయణ, కిరణ్, నరసింహారావు, లలిత, నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూలే ప్రాంగణంలో ..

కాన్షీరాం జయంతి వేడుకలు బహుజన నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే ప్రాంగణంలో నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు హెచ్ బసవయ్య, మట్టే గురుమూర్తి, దామల సత్యం, నందిగామ రాజ్ కుమార్, రామారావు, మనోజ్, రవి, శ్రీనివాస్, వెంకట్, నాగేష్, వీరబాబు ఉన్నారు.


క్రీడలకు సమయం కేటాయించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: క్రీడలకు సమయం కేటాయించాలని, క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం ఉంటుందని డీఎంహెచ్ఓ కళావతిబాయి, ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఎ.ప్రవీణ్‌కుమార్‌లు అన్నారు. శనివారం న్యూవిజన్ హైస్కూల్ వార్షిక క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సీహెచ్‌జీకే.కార్తీక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఎండి.అబాద్ అలీ, జేవీ మైఖేల్, సిహెచ్.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని త్రీ టౌన్‌లో రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ జిల్లా నాయకులు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సన్నె ఉదయ్‌ప్రతాప్ మాట్లాడుతూ... త్రీ టౌన్, గాంధీచౌక్‌తో పాటు వన్‌టౌన్, కమాన్ బజార్ కలుపుతూ ప్రతీరోజు వేల మంది తిరిగే ఏరియా మధ్య గేటు మూసివేయడంతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. మంత్రి వెంటనే స్పందించి రైల్వే మినిస్టర్‌తో ఫోన్‌లో బ్రిడ్జి విషయమై మాట్లాడారన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, సోషల్ మీడియా ఇంచార్జ్ శాసనాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సంజయ్‌ను కలిసిన వెంకటనారాయణ

బీజేపీ ఖమ్మం టూ టౌన్ అధ్యక్షుడిగా నియమితులైన ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్‌లో కలిశారు. ఆయనతో పాటు బానోతు రవి, చందు, కుమ్మరి రమేష్, చంద్రు నాయక్, రవీందర్ ఉన్నారు.

సాగునీరు పొదుపుగా వాడుకోవాలి

నేలకొండపల్లి: రైతులు వారబందీ విధానాన్ని సద్వినియోగం చేసుకుని, సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలంలోని పాలేరు పాత కాల్వ ఆయకట్టు, నందిగామ బ్రాంచి కెనాల్ పరిధిలోని కాలువల నీటి సరఫరాను శనివారం అధికారుల యంత్రాంగం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సాగునీటి సరఫరా వినియోగం పంటల తీరు వివిధ అంశాలపై రైతుల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు దర్గాభవాని, శిరీష, అవినాష్, అరవింద్, పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్‌కుమార్, రైతు ప్రతినిధులు గరిడేపల్లి రామారావు, వెంకటేశ్వరరావు, ఆనం వెంకటరెడ్డి, బోయినపల్లి వీరయ్య, వడ్డె రాంప్రసాద్, పాకనాటి సీతారామిరెడ్డి, గోపిరెడ్డి, విశ్వాసరెడ్డి, తీగ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



ఖమ్మంరూరల్: విద్యార్థులతో సమితి సభ్యులు



తిరుమలాయపాలెంలో..

ఖమ్మంరూరల్: స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని మంగళగూడెం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని శనివారం అందించారు. పోట్ల కుమారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు తూములూరి లక్ష్మీనర్సింహారావు, హెచ్ఎం బి.శ్రీనివాస్, పెనుగొండ సాయికుమార్, దేవరశెట్టి రామారావు, ఎస్.మల్లేశం, సుంకర ఎల్లారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లేపల్లి ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి పి.సైదులు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు పదో తరగ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. పాఠశాల సిబ్బంది పార్థసారథి, రామారావు, ధర్మరాజు, నాగిరెడ్డి, మన్సూరు, నాగేశ్వరరావు, పుల్లయ్య, ఉపేందర్, గాయత్రి, ఝాన్సీ లక్ష్మి, సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..



పరిశీలిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

➡ నగరంలో కమిషనర్ పర్యటన..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 35వ డివిజన్‌లో శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం పర్యటించారు. డివిజన్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి, రోడ్ల వెంట ఉన్న మురుగు, పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. డివిజన్‌లో నిర్మిస్తున్న పార్క్‌ను సందర్శించిన కమిషనర్ ఆహ్లాదకర వాతావరణం ఏర్పడేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పార్క్‌కు ఆనుకొని ఉన్న డ్రెయినేజీపై స్లాబ్‌ను నిర్మించాలని సూచించారు. కార్పొరేటర్ వై.వెంకట్రావ్ ఉన్నారు.

➡ వైకుంఠధామం సందర్శన..

కాల్వొడ్డులోని వైకుంఠధామంను కమిషనర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. వైకుంఠధామంకు వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. అక్కడకు వచ్చే వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు.

➡ లాటరీ పద్ధతిలో టెండర్ కేటాయింపులు

కేఎంసీలో కాంట్రాక్ట్ పద్ధతి పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి టెండర్ విధానంలో మార్పులు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక నుంచి కేఎంసీ ఇచ్చిన కొటేషన్‌కు లేస్ వేసిన వారికి కాకుండా తమ నిబంధనల ప్రకారం కార్మికులను సరఫరా చేసే వారిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేసే యోచనలో అధికారులు ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఇద్దరు కాంట్రాక్టర్లు 120 మంది కార్మికులు, 30 మందికి పైగా డ్రైవర్లను కేఎంసీకి సరఫరా చేస్తున్నారు. వీరి కాంట్రాక్ట్ త్వరలోనే ముగియనుండగా ఇటీవల డివిజన్లలో కార్మికుల సంఖ్య సరిపోవడం లేదని కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తీసుకురావడంతో డివిజన్‌కు అదనంగా మరో మగ్గురిని నియమించేందుకు కాంట్రాక్టర్‌కే బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. ఈ మేరకు 5 శాతం వరకు కమీషన్ తీసుకొని కార్మికలను సరఫరా చేసే కాంట్రాక్టర్లను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నారు.

➡ నూతన ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి చర్యలు

నగరంలో నూతన ఫుట్‌పాత్‌లను నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇల్లెందు క్రాస్ రోడ్డు నుంచి ఎన్టీఆర్ సర్కిల్ ఇరువైపులా, ఎన్టీఆర్ సర్కిల్ నుంచి శ్రీశ్రీ సర్కిల్‌కు ఇరువైపులా, ఇల్లెందు క్రాస్ రోడ్డు నుంచి శ్రీశ్రీ సర్కిల్ వరకు ఇరువైపులా ఈ ఫుట్‌పాత్‌లను నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు చేసినట్లు తెలిసింది. ఇందుకోసం సుమారు రూ.7 కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు సమాచారం.

మురుగు తొలగించి.. జరిమానా విధించే..

- డ్రెయినేజీని శుభ్రం చేసిన కార్మికులు



వ్యర్థాలను తొలగిస్తున్న కార్మికుడు

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో చాంబర్‌ఆఫ్ కామర్స్ సమీపంలోని డ్రెయినేజీని కేఎంసీ అధికారులు శనివారం శుభ్రం చేయించారు. 'మురుగు వాసనతో తిప్పలు' అనే శీర్షికతో శనివారం 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి కేఎంసీ అధికారులు స్పందించారు. శానిటరీ సూపర్‌వైజర్ ఎం.సాంబయ్య, ఎస్సై మల్లయ్య, జవాన్లతో కలిసి డ్రెయినేజీని పరిశీలించి కార్మికులతో మురుగును తొలగించి బ్లీచింగ్ చల్లించారు. డ్రెయినేజీలో బాటిళ్లు, ప్లాస్టిక్ కవర్లు, హోటళ్ల నుండి చేరిన వ్యర్థాలను గుర్తించిన అధికారులు అక్కడ హోటల్, కర్రీ పాయింట్ నిర్వాహకులకు జరిమాన విధించారు. హోటల్ నిర్వాహకులకు రూ.5 వేలు, కర్రీ పాయింట్ నిర్వాహకులకు రూ.3 వేలు జరిమానా విధించారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 18న యూనివర్సిటీలో జరిగే విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తిప్పరాపు లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు సదస్సు పోస్టర్లను కరపత్రాలను ఖమ్మం కేయూ సబ్‌కంప్యూస్ బిల్డింగ్ ఎదుట ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నసీర్, భరత్, అనిల్, రాకేష్ నవీన్, అఖిల, స్పందన, సుజాత పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని కరుణగిరిలో పోస్టర్లు ఆవిష్కరించారు. పీడీఎస్‌యూ నాయకులు యశ్వంత్, ప్రసాద్, వెంకటేష్, రామయ్య పాల్గొన్నారు.

కామేపల్లి: పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మండలంలోని ముచ్చర్ల గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు అశోక్, ఉపేందర్, వంశీ, నరేందర్, రాజేష్, బాలు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత అవకాశాలు



మాట్లాడుతున్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కాంతారావు

ఖమ్మం సహకారనగర్: విద్యతోనే ఉన్నత అవకాశాలు లభిస్తాయని పలువురు కొనియాడారు. శనివారం నగరంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో క్రియేటివ్ స్కూల్ ఆధ్వర్యంలో ఒరాటర్స్‌డే (ఇంగ్లీష్) డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ప్రైవేటు పాఠశాలల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బిజ్జాల కమలాకర్, డైరెక్టర్ బిజ్జాల కౌశిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమపూజ



పూజల్లో పాల్గొన్న మహిళలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని కై కొండాయిగూడెం క్రాస్ రోడ్డులోని శ్రీ అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయంలో శనివారం జాతర వేడుకల్లో భాగంగా శనివారం కుంకమపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పాల్గొని కుంకమ పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

నేడు ప్రతిష్ఠ మహోత్సవం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్ చైతన్యనగర్ బైపాస్‌రోడ్డు పక్కన నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం వైభవంగా జరగనుంది. ఈ మేరకు ఉదయం 10.26 నుండి 11.32 గంటల నడుమ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మేకల హనుమంతురావు తెలిపారు. అదేవిధంగా సోమవారం దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలు ఉంటాయని పేర్కొన్నారు.

అన్నదానం


ఖమ్మం మామిళ్లగూడెం: శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ మొల్లమాంబ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్‌లో శనివారం 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు తిగుల్లరమణ అన్నదానాన్ని ప్రారంభించగా రాధాకృష్ణ, లక్ష్మణ్‌రావు, పాపారావు, రమేష్, వెంకటేష్, చందు, రాజు, సుబ్బారావు, దరిపల్లి కిరణ్, అశోక్, సారవయ్య, చిరంజీవి, పరశురాం, హనుమంతరావు, ఉపేందర్, మల్లికార్జున్, హారిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

కారు పల్టీ..



కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువు ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం రాత్రి కారు పల్టీ కొట్టగా కారును నడుపుతున్న వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచిలోని పెట్రోల్‌బంక్ నిర్వాహకుడు వరప్రసాద్ కారులో కూసుమంచి నుంచి ఖమ్మం వెళ్తుండగా ఉన్నత పాఠశాల వద్దకు రాగానే కుక్కను తప్పించే క్రమంలో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈఘటనలో వరప్రసాద్ గాయాలతో బయటపడ్డాడు.

తహసీల్ ఎదుట కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

నేలకొండపల్లి: పంచాయతీ వర్కర్లకు వేతనాలు చెల్లించాలనే డిమాండ్‌తో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యాన తహసీల్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ.. జీఓ 60 ఆధారంగా వేతనాలు చెల్లించడంతో పాటు సమస్యలు పరిష్కరించాలన్నారు. నాయకులు మామిడి వెంకటేశ్వరరావు, చిర్రా ప్రవీణ్, తోట సైదులు, జార్జి, అక్బర్, రహముతుల్లా, అమరావతి, ఉదయమ్మ, సాలమ్మ, విజయ, మార్తమ్మ, బాబు, గోపి, బలరాం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.